డేటా సైన్స్ తెలిసుంటే.. తిరుగులేదంతే!

అందుబాటులోకి వచ్చిన అపార సమాచారాన్ని మథించి వ్యాపారావకాశాల అమృతాన్ని వెలికి తీసేదే డేటా సైన్స్. ఈ రంగంలో ప్రతి సంవత్సరం ఉద్యోగాలు 45 శాతం పెరుగుతున్నాయి. ఇంత ప్రాముఖ్యం ఉన్న డేటా సైన్స్‌లో పనిచేయాలన్న ఆసక్తి ఉంటే ఏ అర్హతలూ, నైపుణ్యాలూ పెంచుకోవాలో తెలుసుకుందాం!



ఒక ఈ-కామర్స్ ఆప్‌ని రోజూ లక్షమంది తమకు కావలసిన వస్తువుల కోసం సందర్శిస్తారు. కొద్దిరోజులకే తాము ఆసక్తి చూపిన వస్తువులపైనే ఆఫర్లతో ప్రత్యక్షమయ్యేసరికి వినియోగదారులు ఆనందాశ్చర్యాలతో ఆర్డర్లు పెట్టేస్తుంటారు. ఎడ్యుకేషన్ ఫేర్‌కి వెళ్లినపుడు నిర్వాహకులు ఇచ్చిన 'ఫీడ్ బ్యాక్' ఫారం పూర్తి చేసి వచ్చాక రకరకాల ఎడ్యుకేషన్ అబ్రాడ్ ప్యాకేజీల సమాచారం అందుకోవడం తల్లిదండ్రులను విస్మయపరుస్తుంది. అచ్చంగా కోరుకున్నవాటినే ప్రత్యేక ఆఫర్లుగా ప్రకటించి మన మనసుల్ని చూరగొనడం ఆ సంస్థలకు ఎలా సాధ్యమైంది? ఆ వాణిజ్య సంస్థలకున్న లక్షల మంది విభిన్న వినియోగదారుల్లో ఎవరి అవసరాలూ, అభిరుచులకు అనుగుణంగా కచ్చితంగా వాటికే పట్టం గట్టడం ఎలా వీలయింది? ఇదంతా సుసాధ్యం చేసింది...డేటా సైన్స్!

పదిహేనేళ్లుగా పరుగులు

మనదేశంలో పాతికేళ్లనుంచి సాఫ్ట్‌వేర్ సేవలు ఊపందుకోవడంతో జన జీవితంలో సంక్లిష్టమైన పనులు సులభతరం అయ్యాయి. ఏ సవాళ్లకైనా దీటైన పరిష్కారం ఇవ్వగల సత్తాను సాఫ్ట్‌వేర్ రంగం సంతరించుకుంది. సాఫ్ట్‌వేర్ రూపకల్పనకు కావలసిన ముడిసరుకు, సమాచార క్రోడీకరణ ఒక శాస్త్రంగా అవతరించింది. భౌతిక, భూగోళ, రసాయన, పర్యావరణ శాస్త్రాల్లాగా సమాచార శాస్త్రం (డేటా సైన్స్) దశాబ్దిన్నర నుంచి బాగా అభివృద్ధి చెందింది.

ఎనలిటిక్స్ ఇండియా మ్యాగజీన్ అంచనాల ప్రకారం.. 2021-2031 మధ్య పదేళ్ల పాటు డేటా సైన్స్ ఉద్యోగ ప్రపంచంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందుతుంది. ఏటా డేటా సైన్స్ ఉద్యోగాలు 45 శాతం పెరుగుతున్నాయి. డేటా ఎనలిస్ట్, మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్, డేటా ఇంజినీర్, డేటా సైంటిస్ట్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, బిజినెస్ అనలిస్ట్, ప్రొడక్ట్ అనలిస్ట్, ఫైనాన్షియల్ అనలిస్ట్ వంటివి డేటా సైన్స్ రంగం కల్పిస్తున్న కొలువులే!

ఏ నైపుణ్యాలు ?



డేటా సైన్స్‌కు అల్గారిదమ్సే ఆధారం. వీటి గుర్తింపు, కొత్తగా సృష్టి, నిర్వహణకు డేటా సైన్స్ స్పెషలిస్టులు అవసరం. నూతన ఆదాయ వనరుల కోసం కొత్త అల్గారిదమ్స్‌ను సృష్టించగలిగిన వారి సేవలకు మంచి గుర్తింపు ఉంటుంది. కంప్యూటర్ సైన్స్‌తో పాటు పైతాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌పై పట్టు సాధించినా డేటా సైన్స్ స్పెషలిస్ట్‌గా రాణింపు లభిస్తుంది. ఎస్.ఎ.ఎస్, ఎక్సెల్, టాబ్‌లీక్, ఎస్.క్యు.ఎల్. వంటివీ ఉపకరిస్తాయి.

- ఎంట్రీ స్థాయి ప్రెషర్లు బీటెక్ గ్రాడ్యుయేషన్‌తో పాటు స్టాటిస్టిక్స్‌పై పట్టు పెంచుకుంటే డేటా సైన్స్ ఉద్యోగాల్లోకి ప్రవేశించవచ్చు.
- మిడ్ లెవెల్ ఎంట్రీకి మూడు నుంచి ఐదేళ్ల లోపు డేటా సైన్స్ రంగంలో పనిచేసిన అనుభవం, ఎంటెక్ వంటి మాస్టర్ డిగ్రీ ఉండాలి. అప్పుడే కంపెనీలు ఆహ్వానం పలుకుతాయి.
- సీనియర్ పొజిషన్లు ఆశించేవారైతే డేటాసైన్స్ రంగంలో ఆరేడేళ్ల అనుభవంతోపాటు.. గతంలో కొన్ని ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేసివుండాలి. చీఫ్ డేటా ఆఫీసర్, డైరెక్టర్ ఆఫ్ డేటా సైన్సెస్, హెడ్ ఆఫ్ డేటా ఎనలిటిక్స్ వంటి పోస్టులను మంచి ప్యాకేజీతో ఆఫర్ చేస్తారు

సాఫ్ట్ స్కిల్ సంగతి?

సాంకేతిక నైపుణ్యాలతో పాటు మెరుగైన సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకున్న అభ్యర్థులకు ఈ రంగంలో రాణింపు లభిస్తుంది. పనిచేయడంపై మక్కువ, వ్యాపార దృక్పథం, బృందంలో ఒకరిగా సమర్థంగా పనిచేయగల స్ఫూర్తి, కొత్త ఆలోచనలు గల వారికి నియామక కంపెనీలు పెద్దపీట వేస్తాయి.

ఏమేం అవసరం?

> ఎంట్రీ స్థాయి ప్రెషర్లు బీటెక్ గ్రాడ్యుయేషన్‌తో పాటు స్టాటిస్టిక్స్‌పై పట్టు పెంచుకుంటే డేటా సైన్స్ ఉద్యోగాల్లోకి ప్రవేశించవచ్చు

డేటా సైన్స్‌లో పనిచేయాలన్న ఆసక్తిగల వారు.. ఆధారపడగల సమాచార గుర్తింపు, నాణ్యమైన సమాచార లభ్యతపై దృష్టి పెంచుకోవాలి. ఎందువల్ల నంటే డేటా మేళవింపు, మదింపు ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది కాబట్టి. సమాచార స్వచ్ఛతనూ గమనించగలగాలి. విస్తృతమైన సమాచారాన్ని శోధించి వినియోగదారుల ఆలోచనా ధోరణి, ఖర్చు చేస్తున్న సరళిని నిశితంగా ఒడిసిపట్టుకునేందుకు డేటా సైన్స్ స్పెషలిస్టు కృషి చేయాల్సి వుంటుంది.

- మెడికల్ రంగంలో ఇమేజి విశ్లేషణ, ఫార్మా రంగంలో పరిశోధన, నూతన ఫార్ములాల రూపకల్పనకూ..
- ఈ-కామర్స్‌లో భవిష్యత్తులో అమ్మకాలకు అవకాశం గల వస్తువుల గుర్తింపు, వినియోగదారుల కొనుగోళ్ల ధోరణి, అమ్మకాల్లో కొత్త ఊపు తెచ్చే నిర్ణయాలు తీసుకోవడంలో డేటా సైన్స్ సేవలు అమోఘంగా దోహదపడుతున్నాయి.

ప్రస్తుత సమాచార ఆధారిత సమాజం (నాలెడ్జ్ బేస్డ్ సొసైటీ)లో డేటా బేస్ మార్కెట్‌ను సృష్టించగల సామర్థ్యం డేటా సైన్స్ స్పెషలిస్టులకు ఉంది. అలాంటి నిపుణుల కోసమే ఎన్నో కంపెనీలు ఎదురుచూస్తున్నాయి. ఆ దిశగా సన్నద్ధం కావడమే ఉద్యోగార్థుల లక్ష్యం కావాలి.

– యస్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎయిమ్స్ మంగళగిరిలో ఫ్యాకల్టీ పోస్టులు

మంగళగిరిలోని ఎయిమ్స్ ఒప్పంద ప్రాతిపదికన 125 ఫ్యాకల్టీ గ్రూప్-ఎ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ప్రొఫెసర్: 20, **అసిస్టెంట్ ప్రొఫెసర్:** 73, **అడిషనల్ ప్రొఫెసర్:** 10
అసోసియేట్ ప్రొఫెసర్: 22
విభాగాలు: అనస్థీషియాలజీ, అనాటమీ, బయోకెమిస్ట్రీ, బయోస్టాటిస్టిక్స్, బర్న్స్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ, కార్డియాలజీ, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఎండోక్రైనాలజీ, ఈఎన్‌టీ, ఫోరెన్సిక్ మెడిసిన్, గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, సైకియాట్రీ.
అర్హత: సంబంధిత విభాగంలో మెడికల్ పీజీ, ఎండీ/ ఎంఎస్/ ఎంసీహెచ్/ డీఎంతో పాటు పని అనుభవం.
వయసు: ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్ ఖాళీలకు 58 ఏళ్లు; ఇతర పోస్టులకు 50 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్, రిక్రూట్‌మెంట్ సెల్, రూం నంబర్ 216, 2వ అంతస్తు, లైబ్రరీ అండ్ అడ్మిన్ బిల్డింగ్, ఎయిమ్స్, మంగళగిరి, గుంటూరు' చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29.01.2024.
హార్డ్ కాపీ స్వీకరణకు చివరి తేదీ: 08.02.2024.
వెబ్‌సైట్: https://www.aiimsmangalagiri.edu.in/

శ్రీకాకుళంలో పారామెడికల్ ఖాళీలు

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళంలోని వైద్య సంస్థల్లో కాంట్రాక్ట్/ అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన 40 వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది.
వైద్య సంస్థలు: ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల.
ఖాళీలు: బుక్ బేరర్, డీఈవో/ కంప్యూటర్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, స్పీచ్ థెరపిస్ట్, పర్సనల్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అసిస్టెంట్ లైబ్రేరియన్, ల్యాబ్ అటెండెంట్.
అర్హత: పోస్టును బట్టి ఎస్ఎస్సీ, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ డిప్లొమా.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ప్రిన్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, శ్రీకాకుళం'లోని నిర్దిష్ట కౌంటర్లలో అందజేయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 20-01-2024.
వెబ్‌సైట్: https://srikakulam.ap.gov.in/

ఏపీ జ్యుడీషియల్ సర్వీసులో సివిల్ జడ్జిలు

ఏపీ స్టేట్ జ్యుడీషియల్ సర్వీసులో 39 సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఉద్యోగాల భర్తీకి (32 ఖాళీలు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్; 7 ఖాళీలు ట్రాన్స్‌ఫర్ ద్వారా) అమరావతిలోని ఏపీ స్టేట్ హైకోర్టు ఆఫ్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ (లా).
వయసు: 35 ఏళ్లు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు అయిదేళ్లు; దివ్యాంగ అభ్యర్థులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.
ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, రాత పరీక్ష, వైవా-వాయిస్ టెస్ట్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.1500 (ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు రూ.750).
స్క్రీనింగ్ టెస్ట్ కేంద్రాలు: గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం.
ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 31-01-2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 01-03-2024.
స్క్రీనింగ్ టెస్ట్ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష): 13-04-2024.
వెబ్‌సైట్: https://aphc.gov.in/recruitment.html

అప్రెంటిస్‌షిప్

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్‌లో...

తమిళనాడు రాష్ట్రం నైవేలిలోని ప్రభుత్వ రంగ సంస్థ- నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎల్సీ ఇండియా లిమిటెడ్) ఏడాది అప్రెంటిస్ శిక్షణలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: 314
టెక్నీషియన్ (డిప్లొమా) అప్రెంటిస్: 318
మొత్తం ఖాళీలు: 632.
విభాగాలు: మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, సివిల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, కెమికల్, మైనింగ్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఫార్మసీ.
స్టైపెండ్: నెలకు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు రూ.15028; టెక్నీషియన్ అప్రెంటిస్‌కు రూ.12524.
అర్హతలు: సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ లేదా టెక్నాలజీలో డిప్లొమా/ డిగ్రీ.
ఎంపిక: డిప్లొమా/ డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 18-01-2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-01-2024.
అభ్యర్థుల ఎంపిక జాబితా వెల్లడి: 19-02-2024.
అప్రెంటిస్‌షిప్ ప్రవేశ తేదీలు: 23-02-2024 నుంచి 29-02-2024 వరకు.
వెబ్‌సైట్: https://www.nlcindia.in/

ప్రవేశాలు

గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలల్లో ఇంటర్

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ప్రతిభా కళాశాలలు)లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు నిర్వహించే 'తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ ఉచిత విద్య, వసతి సౌకర్యాలతో పాటు ఐఐటీ, నీట్ తదితర జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇస్తారు.
గ్రూపులు: ఎంపీసీ (575 సీట్లు, బైపీసీ (565 సీట్లు).
మొత్తం సీట్లు: 1,140 (బాలురు- 660; బాలికలు- 480).
రిజర్వేషన్: అన్ని సీట్లు ఎస్టీ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించారు.
అర్హత: మార్చి-2024లో పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2,00,000 (పట్టణ ప్రాంతం); రూ.1,50,000 (గ్రామీణ ప్రాంతం) మించకూడదు.
వయసు: విద్యార్థుల వయసు 31.08.2024 నాటికి 19 ఏళ్లు మించకూడదు.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 05-02-2024.
వెబ్‌సైట్: https://ttwreiscoe.cgg.gov.in/TTWREISWEB20/#!/

హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో ఎంబీఏ

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ 2024-2026 విద్యా సంవత్సరానికి ఎంబీఏలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
రెండేళ్ల ఎంబీఏ ఫుల్ టైం ప్రోగ్రామ్: 75 సీట్లు
విభాగాలు: మార్కెటింగ్, ఫైనాన్స్, ఆపరేషన్స్, హ్యూమన్ రిసోర్సెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, బిజినెస్ అనలిటిక్స్, బ్యాంకింగ్.
ప్రవేశ ప్రక్రియ: క్యాట్-2023 స్కోర్, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: జనరల్ రూ.600, ఈడబ్ల్యూఎస్ రూ.550, ఓబీసీ రూ.400, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.275.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-01-2024.
వెబ్‌సైట్: http://acad.uohyd.ac.in/mba24.html

తాజా ఇంటర్న్‌షిప్‌లు

విజయవాడలో

టీచింగ్

సంస్థ: బీడీపీఎస్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000 + ఇన్సెంటివ్స్
దరఖాస్తు గడువు: జనవరి 18
అర్హతలు: డేటా స్ట్రక్చర్స్, డెవోప్స్, జావా, ఒరాకిల్, పైతాన్ నైపుణ్యాలు
internshala.com/i/bdcc92

హైదరాబాద్‌లో

టాలెంట్ అక్విజిషన్

సంస్థ: జీగ్లర్ ఏరోస్పేస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 18
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/0cc3e1

సేల్స్

సంస్థ: ఐజీబ్రా.ఏఐ
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 19
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, మార్కెటింగ్, నెగోషియేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్, సేల్స్ పిచ్ నైపుణ్యాలు
internshala.com/i/7dde7d

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: సిద్ధి వినాయకా క్రియేటివ్ ల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: జనవరి 21
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, కాన్వా, కోరల్‌డ్రా నైపుణ్యాలు
internshala.com/i/84228e

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: సీరియల్ ఎక్స్‌పెరిమెంట్స్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ.15,000 + ఇన్సెంటివ్స్
దరఖాస్తు గడువు: జనవరి 16
అర్హతలు: ఇంగ్లిష్, హిందీ, తెలుగు మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/eb9f35

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: మేరియోక్స్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 19
అర్హతలు: ఈమెయిల్ మార్కెటింగ్, సేల్స్ నైపుణ్యాలు
internshala.com/i/a32c4b

వీడియో యాంకరింగ్

సంస్థ: కాల్2మెకానిక్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 19
అర్హతలు: యాంకరింగ్, కంటెంట్ మార్కెటింగ్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/31c0a7

ఇంటర్నేషనల్ బిజినెస్ డెవలప్‌మెంట్

సంస్థ: జినెటిక్
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: జనవరి 17
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/648ac6

వీడియోగ్రఫీ అండ్ వీడియో ఎడిటింగ్

సంస్థ: కొక్కు ప్రాప్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.2,500
దరఖాస్తు గడువు: జనవరి 19
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేలర్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో నైపుణ్యాలు
internshala.com/i/a438e5

ఆర్మీలో స్పెషల్ ఎంట్రీ

వివిధ విద్యార్హతలతో ఇండియన్ ఆర్మీ తరచూ ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తోంది. నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సీసీ)లో చేరినవారిని ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోంది. దాదాపు అన్ని నియామకాల్లోనూ కొన్ని పోస్టులను వారి కోసమే కేటాయిస్తోంది. అలాగే ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ పేరుతో ప్రత్యేక నోటిఫికేషన్ ఏటా విడుదల చేస్తోంది. మహిళలు సహా అవివాహిత గ్రాడ్యుయేట్లు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభతో శిక్షణకు ఎంపిక చేస్తారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్నవారిని లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఇటీవలే వెలువడిన ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ ప్రకటన వివరాలు...

ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ విధానంలో ఏడాదికి రెండుసార్లు ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ పోస్టుల భర్తీకి ప్రకటనలు విడుదల చేస్తోంది. డిగ్రీతోపాటు ఎన్‌సీసీ అర్హత ఉన్నవారు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను అభ్యర్థులు పొందిన అకడమిక్ మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్టు చేస్తారు. ఇలా వడపోతలో నిలిచినవారికి సెలక్షన్ కేంద్రాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఏపీ, తెలంగాణ అభ్యర్థులకు బెంగళూరులో ముఖాముఖి ఉంటుంది. సైకాలజిస్ట్, గ్రూప్ టెస్టింగ్ ఆఫీసర్, ఇంటర్వ్యూ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఇవి జరుగుతాయి. రెండు దశల్లో ఐదు రోజులు కొనసాగుతాయి. తొలి రోజు స్టేజ్-1లో ఉత్తీర్ణులైనవారికే తర్వాతి 4 రోజులు నిర్వహించే స్టేజ్-2 ఇంటర్వ్యూకి అవకాశమిస్తారు. ఇందులో నెగ్గినవారికి వైద్య పరీక్షలు నిర్వహించి, శిక్షణలోకి తీసుకుంటారు.

ఎంపికైతే...

ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ విధానంలో ఎంపికైనవారికి ఈ ఏడాది అక్టోబరు నుంచి ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ, చెన్నైలో 49 వారాలు శిక్షణ ఉంటుంది. ఈ సమయంలో ప్రతి నెల రూ.56,100 స్టైపెండ్ చెల్లిస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారికి పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ డిగ్రీని మద్రాస్ యూనివర్సిటీ ప్రదానం చేస్తుంది. అనంతరం లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఇలా చేరినవారు పదేళ్లపాటు ఉద్యోగంలో కొనసాగవచ్చు. వ్యవధి పూర్తయిన తర్వాత సంస్థ అవసరాలు, అభ్యర్థుల ఆసక్తుల ప్రకారం కొందరిని శాశ్వత ఉద్యోగం (పర్మనెంట్ కమిషన్) లోకి తీసుకుంటారు. మిగిలినవారికి మరో నాలుగేళ్లపాటు సర్వీస్ పొడిగిస్తారు.

లెఫ్టినెంట్‌గా విధుల్లో చేరినవారు రెండేళ్ల అనుభవంతో కెప్టెన్, ఆరేళ్లకు మేజర్, 13 ఏళ్ల సేవలతో లెఫ్టినెంట్ కర్నల్ హోదాలకు చేరుకోవచ్చు. వీరికి మొదటి నెల నుంచే లెవెల్-10 రూ.56,100 మూల వేతనంతోపాటు మిలిటరీ సర్వీస్ పే, డీఏ, హెచ్ఆర్ఏ, పలు ఇతర అలవెన్సులు అందుతాయి. తొలి నెల నుంచే రూ.లక్షకు పైగా వేతనంగా లభిస్తుంది.

మొత్తం ఖాళీలు: 55.
వీటిలో 50 పురుషులకు, 5 మహిళలకు కేటాయించారు. ఈ రెండు విభాగాల్లోనూ 6 (పురుషులు 5, మహిళలు 1) పోస్టులు యుద్ధంలో మరణించిన ఆర్మీ ఉద్యోగుల పిల్లలకు దక్కుతాయి.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే మూడు అకడమిక్ సంవత్సరాలు ఎన్‌సీసీ సీనియర్ డివిజన్ వింగ్‌లో కొనసాగి ఉండాలి. ఎన్‌సీసీ సి సర్టిఫికెట్‌లో కనీసం బి గ్రేడ్ పొందాలి. యుద్ధంలో మరణించిన ఆర్మీ ఉద్యోగుల పిల్లలకు ఎన్‌సీసీ 'సి' సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: జులై 1, 2024 నాటికి 19 నుంచి 25 ఏళ్లలోపు ఉండాలి. జులై 2, 1999 - జులై 1, 2005 మధ్య జన్మించినవారు అర్హులు.
ఆన్‌లైన్ దరఖాస్తులు: ఫిబ్రవరి 6 మధ్యాహ్నం 3 వరకు స్వీకరిస్తారు.
వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

నిర్మాణ రంగంలో రాణిస్తారా?

దేశంలో ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తూ నిర్మాణరంగం శరవేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలకూ ఆస్కారం ఇస్తోంది. వీటిని సొంతం చేసుకోవడానికి ప్రత్యేక నైపుణ్యాలు అవసరం. ఆ దిశగా సుశిక్షితులైన మానవ వనరులను రూపొందించడానికి దేశంలో పలు సంస్థలు వెలిశాయి. వాటిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రిసెర్చ్ (నిక్మార్) ముఖ్యమైంది. ఈ సంస్థ హైదరాబాద్ క్యాంపస్‌లో పలు కోర్సులు అందిస్తోంది. వాటిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

నిక్మార్ హైదరాబాద్ (షామీర్‌పేట) క్యాంపస్‌లో రెండేళ్లు, ఏడాది వ్యవధితో పలు రియల్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్, అనుబంధ కోర్సులు అందిస్తున్నారు. పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలతో ప్రవేశం లభిస్తుంది. అకడమిక్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు టాప్ ర్యాంకర్ స్కాలర్‌షిప్పులు అందిస్తున్నారు. పది, ఇంటర్/డిప్లొమా, గ్రాడ్యుయేషన్‌లో 95 శాతం మార్కులకు 80 శాతం ట్యూషన్ ఫీజు తగ్గిస్తారు. 90 శాతం మార్కులు ఉంటే 60 శాతం ఫీజులో రాయితీ ఉంటుంది. 85 శాతం మార్కులకు ఫీజులో 40 శాతం మినహాయిస్తారు. అలాగే 80 శాతం ఉన్నవారికి 20 శాతం తగ్గిస్తారు.

పరీక్ష ఇలా...

నిక్మార్ కామన్ అడ్మిషన్ టెస్టు (ఎన్‌క్యాట్) 180 మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో క్వాంటిటేటివ్ అండ్ ఎనలిటికల్ ఎబిలిటీ 72, డేటా ఇంటర్‌ప్రెటేషన్ 36, వెర్బల్ అండ్ జనరల్ ఎబిలిటీ 72 మార్కులకు ఉంటాయి. పరీక్షలో ప్రతిభ చూపినవారికి జీడీ, ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. గ్రూప్ డిస్కషన్‌కు 20, పర్సనల్ ఇంటర్వ్యూకు 30, అప్లికేషన్ రేటింగ్ (అకడమిక్ ప్రతిభ, పని అనుభవం)కు 70 మార్కులు కేటాయించారు. మొత్తం 300 మార్కులకు గానూ చూపిన ప్రతిభ ప్రకారం ప్రవేశాలు లభిస్తాయి. సీయూఈటీ (పీజీ), క్యాట్, మ్యాట్, ఎక్స్‌సెట్, ఎన్‌మ్యాట్, ఏటీఎంఏ.. వీటిలో ఏదైనా స్కోరు ఉన్నవారు ఎన్‌క్యాట్ నుంచి మినహాయింపు పొందవచ్చు.

ఏయే అవకాశాలు?

నిక్మార్‌లో విద్య అభ్యసించినవారు ప్రాంగణ నియామకాల ద్వారా ప్రముఖ స్థిరాస్తి, రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్, సిమెంట్ పరిశ్రమ, బ్యాంకింగ్, ఫైనాన్స్.. సంస్థల్లో ఉద్యోగాలు సొంతం చేసుకుంటున్నారు. లోధా, అదానీ, జేఎంసీ ప్రాజెక్ట్స్, శోభ, గోద్రెజ్ ప్రాపర్టీస్, డీఎల్ఎఫ్ బిల్డింగ్ ఇండియా, డీహెచ్ఎఫ్ఎల్, యునీటెక్, టాటా హౌసింగ్, అన్సాల్ ఏపీఐ, రహేజా యూనివర్సల్, లార్సెన్ అండ్ టర్బో, పంజ్ లాయిడ్ గ్రూప్, 99 యాకర్స్, మ్యూజిక్ బ్రిక్స్, ఇండియా ప్రాపర్టీ, ఇండియా హౌసింగ్.కామ్.. ఇలా సుమారు 125 సంస్థలు ఇక్కడి విద్యార్థులను క్యాంపస్ నియామకాల ద్వారా తీసుకుంటున్నాయి. గత ఏడాది ప్రాంగణ నియామకాల్లో గరిష్ఠంగా రూ.22 లక్షల వార్షిక వేతనంతో అంతర్జాతీయ ప్యాకేజీ లభించింది. దేశీయంగా రూ.12 లక్షల అత్